## వివక్షత లేని సమాజ స్థాపన కోసం

# కృషిచేసిన మహనీయుడు



నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్

2 లో..

**ఆసిఫాబాద్ కలెక్టరేట్ ప్రభాతవార్త :** కుల, వర్ణ, వర్గ, జాతి, లింగ,మత వివక్షతలు లేని సమ సమాజ స్థాపన కోసం కృషిచేసిన మహా నీయుడు మహాత్మా బసవేవ్వరుడు అని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహతదేవరావు అన్నారు.


# ఆదిలాబాద్ వార్త



ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

సోమవారం 24, ఏప్రిల్ 2023 8 పేజీలు


## సిరులు కురిపించే

వివరాలు 2 లో..



ఆర్గానిక్ పంటలతో అధిక లాభాలు

# అంతర పంటలు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

రైతులు అభ్యదయ భావాలతో పంట సాగు చేస్తున్నారు శాస్త్రవేత్తల, ఉద్యాన శాఖధికారుల సలహా, సూచనలతో అంతర పంటలు వేస్తున్నారు. నీరు సమృద్ధిగా ఉన్న రైతులు అంతర పంటలపైనే దృష్టి సారిస్తున్నారు. అంతర పంటల్లో సేంద్రియ వ్యవసాయంలో భాగంగా పశువుల పేడ ఆవు మూత్రం వానపాముల ఎరువులు ఉపయోగిస్తున్నారు. అంతర్ పంటల నాణ్యత ప్రమాణాలతో పాటు వినియోగదారుల ఆరోగ్యానకి మంచివిగా ఉండేలా రైతులు కృషి చేస్తున్నారు. సేంద్రియ వ్యవసాయంలో ఎన్నో విప్లవాత్మక మాటలు వచ్చాయి. రైతులు కొత్త విధానాలను చేపడుతుండడం విశేషం. వినియోగదారులు కూడా వీటికి అదోక ప్రాధాన్యమిచ్చి కొంచెం ధర ఎక్కువైనా ఆరోగ్యరీత్యా వీటిని వినియోగిస్తున్నారు.

## మహాత్మా బసవేశ్వరుని

# జయంతి

2 లో..



-అందరం సమానమే అని చాటిన మహనీయుడు, మహాత్మా బసవేశ్వరుడు ..జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త**

మనుషులందరం సమానమే అని చాటిన మహనీయుడు బసవేశ్వరుడు అని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా బసవేశ్వరుడు 890వ జయంతి ఉత్సావాలలో పాల్గొని బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## వ్యవసాయంలో

# యువరక్తం

వ్యవసాయానికే ప్రాధాన్యత ఇస్తున్న యువత

2 లో..



**బోథ్, ప్రభాతవార్త:**

గతంలో రైతులు సేంద్రీయ వ్యవసాయంతో పంటలు పండించే వారు.పంటలకు గిట్టు బాటు ధరలు లేకున్నా లాభనష్టాలు చూడకుండా వ్యవసాయాన్ని నమ్ముకొని బ్రతికే రైతులు ఉండేవారు. కాలం గడుస్తున్నా కొద్ది రైతులు పండించిన పంటలకు లాభాలు లేక వ్యవసాయాన్ని మానేద్దామని పరిస్థితులు వచ్చాయి. రైతులు తమకు ఎంత వ్యవసాయ భూమి ఉన్న సరే వారి వారసులను మాత్రం వ్యవసాయం వైపు మళ్లించకుండా చూసుకునేవారు. ఒక రైతు కొడుకు మరో రైతు కావద్దనుకునేవారు. తమ పిల్లలను పెద్ద పెద్ద చదువులు చదివించి ప్రయోజకులను చేయాలని చూసేవారు. కానీ ఇప్పుడు పరిస్థితుల్లో మారుతున్నాయి.

# టీజీసెట్'కు

## అనుహ్య స్పందన

సెంటర్లను పర్యవేక్షించిన ఆర్‌సి ఓ కొప్పుల స్వరూపరాణి



2 లో..

# వ్యవసాయంలో యువ రక్తం

బోథ్, ప్రభాతవార్త:

**మొదటిపేజీ తరువాయి :** గతంలో రైతులు సేంద్రీయ వ్యవసాయంతో పంటలు పండించే వారు. పంటలకు గిట్టు బాటు ధరలు లేకున్నా లాభనష్టాలు చూడకుండా వ్యవసాయాన్ని నమ్ముకొని బ్రతికే రైతులు ఉండేవారు. కాలం గడుస్తున్నా కొద్ది రైతులు పండించిన పంటలకు లాభాలు లేక వ్యవ సాయాన్ని మానే ద్దామని పరిస్థితులు వచ్చాయి. రైతులు తమకు ఎంత వ్యవసాయ భూమి ఉన్న సరే వారి వార సులను మాత్రం వ్యవ సాయం వైపు మళ్లించ కుండా చూసుకునేవారు. ఒక రైతు కొడుకు మరో రైతు కావద్దనుకునేవారు. తమ పిల్లలను పెద్ద పెద్ద చదువులు చదివించి ప్రయోజకులను చేయాలని చూసేవారు. కానీ ఇప్పుడు పరిస్థితుల్లో మారుతున్నాయి. యువకులు పెద్ద పెద్ద చదువులు చదివిన వారి సైతం వ్యవసాయం వైపు మొగ్గు చూపుతున్నారు. వ్యవసాయంలో కొత్త టెక్నాలజీలతో ముందుకు దూసుకెళ్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఒకప్పుడు వ్యవసాయంలో ఏముంది అనేవారు. ఇప్పుడు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం వ్యవసాయ భూముల



కంటే బీడు భూము ఎక్కువగా ఉండేవి. ఇప్పుడున్న పరిస్థితిల్లో పశువులు వేయడానికి కూడా గడ్డి భూములు లేని విధంగా వ్యవసాయం చేస్తున్నారు. దీంతో పాటు రియల్ ఎస్టేట్ దందాలు పెరుగుతూ వస్తుండడం వల్ల వ్యవసాయ భూముల రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయి. దీంతో గడ్డి భూముల సైతం సారవంతమైన వ్యవసాయ భూములుగా మారుస్తూ వ్యవసాయ రంగంలో పోటీ పడుతూ పెద్ద మొత్తంలో ఆయా రకాల పంటలను యువ రైతులు పండిస్తున్నారు. రైతులు తమ జీవన శైలిని మార్చు కుంటూ ముం దుకు సాగుతున్నారు. తమ కుటుంబాలకు వారే పెద్ద దిక్కుగా నిలుస్తు న్నారు. విద్యను అభ్య సిస్తున్న విద్యార్థుల సైతం సెలవుల్లో తమ పంట పొలాల్లో నడుము వంచి పని చేస్తున్నారు. చదివిన చదువులకు సరైన పారితోషం లేకుండా మరొకరికిందా తలవంచి పని చేయడం ఇష్టం లేని మేధావుల సైతం వ్యవసాయ రంగాన్ని ఎంచు కుంటున్నారు. డెయిరీ ఫాం, నర్సరీలు ఇలా కాలానికి అనుగుణంగా పంటలు పండిస్తూ లాభాలను గడిస్తున్నారు. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వాలు గిట్టుబాటు ధరలు కల్పిస్తూ రైతులు పండించిన ప్రతి ఒక్క పంటను ప్రభుత్వం కొనుగోలు చేసినట్లయితే వ్యవసాయ మరింత ముందుకు సాగుతుందని భావి స్తున్నారు.

**పంట మార్పిడితో లాభాలు...**

-బండారి శ్రీధర్‌రెడ్డి, పిప్పల్‌ధరి గ్రామ పంచాయతీ సర్పంచ్



పిప్పల్‌ధరి గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ప్రజలకు సేవ చేస్తూ అంటూ వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నా. 30 ఎకరాల వ్యవసాయ భూమిలో కాలానికి అను గుణంగా పంటలు మార్పిడి చేస్తూ పంటలను పడి స్తున్నాం. వ్యవసాయంలో మంచి లాభాలను గడిస్తున్నా.

**వ్యవసాయం చేయడం సంతోషంగా ఉంది...**

-గంగారెడ్డి, పిప్పల్‌ధరి



తాను డిగ్రీ వరకు విద్యను అభ్యసించాను. కానీ ఒకరి కింద పని చేయడం ఇష్టం లేక వ్యవసాయం బాట పట్టాను. 20 ఎకరాలలో వివిధ పంట లను పండిస్తున్నాను. తల్లి దండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటాను. వ్యవ సాయం చేయడం నాకు ఎంతో సంతోషాన్నిస్తుంది.

# సిరులు కురిపించే అంతర పంటలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** రైతులు అభ్యుదయ భావాలతో పంట సాగు చేస్తున్నారు శాస్త్రవేత్తల, ఉద్యాన శాఖధికారుల సలహా, సూచనలతో అంతర పంటలు వేస్తున్నారు. నీరు సమృద్ధిగా ఉన్న రైతులు అంతర పంటలపైనే దృష్టి సారి స్తున్నారు. అంతర పంటల్లో సేంద్రియ వ్యవ సాయంలో భాగంగా పశువుల పేడ ఆవు మూత్రం వానపాముల ఎరువులు ఉపయో గిస్తున్నారు. అంతర్ పంటల నాణ్యత ప్రమాణాలతో పాటు వినియోగదారుల ఆరోగ్యా నకి మంచివిగా ఉండేలా రైతులు కృషి చేస్తు న్నారు. సేంద్రియ వ్యవసాయంలో ఎన్నో విప్లవాత్మక మాటలు వచ్చాయి. రైతులు కొత్త విధా నాలను చేపడుతుండడం విశేషం. వినియోగ దారులు కూడా వీటికి అదోక ప్రాధాన్యమిచ్చి కొంచెం ధర ఎక్కువైనా ఆరోగ్యరీత్యా వీటిని వినియోగిస్తున్నారు.

**-అంతర పంటల రకాలు....**

వీటిలో మూడు రకాల అంతర పంటలను



మనం గమనించవచ్చు వరుస నాటడం కనీసం రెండు రకాల కూరగాయల మొక్కలను ఒక్కో వరుసలో ఒక్కో రకాన్ని నాటడం.

మిశ్రమ అంతర పంట: దీనిని ప్రాథమిక అంతర నాటడం అని పిలుస్తారు ఇందులో రెండు రకాల ధాన్యాలకు సంబంధించినివి కలిపి నాటడం. రిలే పంటలు: మొదటి పంట పక్వానికి



వచ్చినప్పుడు రెండవ పంటను విత్తుతారు

**--బహుళ ప్రయోజనాలు...**

ప్రతికూల పరిస్థితుల్లో నష్టపోయిన ఒక పంట అయినా చేతికందుతుంది. భూమిలో పోషకాల వినియోగం తగ్గుతుంది కలుగ బెడద తప్పుతుంది నేలకూతకు ఆస్కారం ఉండదు. భూసారాన్ని కాపాడుకోవచ్చు నత్రజని శాతం పెరుగుతుంది పప్పు ధాన్యాల సాగుతూ భూసారాన్ని మరింత పెంచుకోవచ్చు ప్రధాన పంటలను ఆశించే చీడపీడలను అరికట్టవచ్చు సహజ వనరులను ఎక్కువ మొత్తంలో వినియోగించుకోవచ్చు ఎరువుల వినియోగం తగ్గుతుంది.

**-అంతర సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు...**

అంతర సాగు రైతులకు లాభాలను తెచ్చి పెడతాయి పంటలకు అవసరమైన భూములను రెండు రకాల సాగుతో దీర్ఘకాలీక పంటల మధ్య స్వల్పకాలిక పంటలు వేసుకోవచ్చు దీంతో మొదట పంట సాగు ద్వారా వచ్చిన ఆదాయం రెండో పంట పెట్టుబడికి సహాయపడుతుంది. కంది పంట ప్రత్యేకత ఏది వేరుశనగ ఆముదం జొన్న పెసర మినుములలో అంతర పంటగా అనుకూల పత్తిలో అంతర పంటగా వేరుశనగ పంటలు సాగు చేసి లాబాలను పొందుతారు. అంతర పంటల్లోకి కందికి ప్రత్యేకత ఉన్నది వీటివేర్లు లోతుగా భూమిలోకి తెచ్చుకుపోతాయి తేమను పోషకాలను లోపలి పొరల నుంచి తీసుకుంటాయి. అంతర పంటగా పప్పుధాన్యాలు పప్పు ధాన్యాలకు సంబంధించిన పంటలు రాల్చిన ఆకుల కూలి సేంద్రియ ఎరువుగా మారి భూసారం పెరుగుతుంది. పప్పు ధాన్యాల పంటలు వాతావరణంలో నత్రజనిని రైజోబియం వేరు గుడిబల ద్వారా స్వీకరించి భూసారాన్ని పెంచు తాయి. అంతర్పంటలుగా వేరుసేనగలు అలసంద పొద్దుతిరుగుడు సాగు చేస్తే ఆకు మృత తెగులు ఉద్భృతి ఉండదు. సజ్జ సాగు చేస్తే ఉండదు. వేరుశనగ, ధనియాలు వేస్తే సెనగపప్పు బాదం ఉండదు వేరుశనగ అలసంద పెసర సోయాచిక్కుల్ల సాగు చేస్తే మిత్ర పురుగుల సంఖ్య పెరిగి శనగచ్చ పురుగులను కట్టడి చేయవచ్చు.

**-రెండు పంటలతో అధిక ఆదాయం..**

ఎరువుల పురుగు మందులు తక్కువగా వాడే అవకాశం ఉండడంతో ఖర్చు తుగ్గుతుంది. ఒక పంట దెబ్బతిన్న మరో పంట ద్వారా ఆదాయం పొందవచ్చు పప్పు ధాన్యాలు దుంపల సాగుతో భూమి సిరవంతంగా మారుతుంది రైతులకు కూరగాయలు వేరుశనగ, ఆయిల్ పామ్ తదితర పంటల సాగుతో అధిక లాభాలను ఆర్జిస్తున్నారు.

**మేడిశెట్టి మహేందర్, వెలగనూరు**

ఆయిల్ ఫామ్‌తో పాటు అరటిసాగు, దీనితో పాటు, అంతర్ పంటగా కూరగాయాలను కూడా సాగుచేస్తూ, మంచి లాభాలను గడిస్తున్నట్టుగా ఆయన చెప్పారు దీనివల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయని ఆయన వివరించారు.

**కందుల రమేష్, గుడిపేట్..**

ఆయిల్ ఫామ్‌తో పాటు మునగ, మినుముసు సాగు చేస్తున్నానని దీనివల్ల అధిక లాభాన్ని ఆర్జిస్తున్నాని తెలిపారు.

## వివక్షత లేని సమాజ స్థాపన కోసం కృషిచేసిన మహానీయుడు మహాత్మా బసవేశ్వరుడు

ఆసిఫాబాద్ కలెక్టరేట్ ,ప్రభాతవార్త :

**మొదటిపేజి తరువాయి :** ఆదివారం మహాత్మా బసవేవ్వరుడు 890వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్స వానికి జిల్లా అదనపు కలెక్టర్ రాజేశంతో కలిసి హాజరై బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలంతా సమానమేనని, వివక్షలతో సంబంధం లేకుండా కలిసి ఉండాలని సమానత్వం కోసం కృషిచేసిన మహోన్నత వ్యక్తి బసవేశ్వరుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సత్యనారాయణరెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ అదికారి సజీవన్, ఎంపిపి మల్లికార్జున్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా బసవేశ్వరుని జయంతి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** మనుషు లందరం సమానమే అని చాటిన మహానీయుడు బసవేశ్వ రుడు అని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా బసవేశ్వరుడు 890వ జయంతి ఉత్సా వాలలో పాల్గొని బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 12వ శతాబ్దానికి చెందిన బసవేశ్వరుడు ప్రజలంతా సమానమేనని, కుల, వర్ణ, వర్గ, జాతా, లింగ, మత వివక్షలతో సంబంధం లేకుండా కలిసి ఉండాలని సమానత్వాన్ని బోధించిన మహానీయుడని అన్నారు. మహాత్మా బసవేశ్వరుడు జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, బసవేశ్వరుడు ఆచరించిన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆశయాలను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## టీజీసెట్‌కు అనూహ్యస్పందన

బెల్లంపల్లి, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి** మొదటిపేజి తరువాయి : ఆదివారం రోజున జరిగిన తెలంగాణ గురుకుల కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌కు అనూహ్యస్పందన లభించింది. రాష్ట్రంలోని గురుకులాల్లో వచ్చే విద్యా సంవత్సరానికిగాను ఐదవ తరగతలో అడ్మిషన్ కోసం నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నాం ఒంటిగంట వరకు జరిగిన ఈ ప్రవేశ పరీక్షకు గంట ముందే ఆయా పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవడంతో సందడి నెలకొన్నది. ఆదిలాబాద్ రీజియన్‌లో 23 పరీక్షా కేంద్రాలలో 8075 మంది విద్యార్థులకుగాను 7627 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. కేవలం 448మంది విద్యార్థులు మాత్రమే గైర్హాజరైనట్లు ఆదిలాబాద్ రీజియన్ సంక్షేమ గురుకులాల రీజనల్ కో ఆర్డినేటర్ కొప్పుల స్వరూప రాణి తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు లేకుండా ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో ఏడు సెంటర్లలో 2397 మంది విద్యార్థులకుగాను 2238 మంది విద్యార్థులు హాజరయ్యారు. అదేవిధంగా ఆసిఫాబాద్ జిల్లాలో 8 పరీక్ష కేంద్రాలలో 2603 మంది విద్యార్తులకు గాను 2467 మంది విద్యార్థులు హాజరయ్యారు. మంచిర్యాల జిల్లాలో 8 పరీక్షా కేంద్రాలలో 3075 మంది విద్యార్థులకు గాను 2922 మంది విద్యార్థులు హాజరుకాగా 153 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆమె తెలిపారు. మొత్తంగా ఆదిలాబాద్ రీజియన్‌లోని ఆదిలాబాద్ కొయురం భీం ఆసిఫాబాద్ మంచిర్యాల జిల్లాలోని 23 పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ప్రవేశ పరీక్ష ముగిసింది. బెల్లంపల్లి ఏర్పాటు చేసిన తెలంగాణ గురుకుల కామన్ ఎంట్రన్స్ టెస్ట్(టీజీ సెట్)-2023 పరీక్షా కేంద్రాలను ఆదిలాబాద్ రీజియన్ సంక్షేమ గురుకులాల ఆర్‌సి ఓ కొప్పుల స్వరుప రాణి సందర్శించారు. బెల్లంపల్లిలో నాలుగు పరీక్ష కేంద్రాలు సిఒఈ టీఎస్ రెసిడెన్షియల్ బాలికల గురుకులం కాసిపేట గురుకులాలను సందర్శించి పరీక్ష జరిగే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం బెల్లంపల్లి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలో టీజీ సెట్ సంబంధించిన ఆదిలాబాద్ రీజియన్‌లోని 23 పరీక్ష కేంద్రాలకు సంబంధించిన హాజరు వివరాలను వెల్లడించారు. ఆమె వెంట బెల్లంపల్లి పరీక్షా కేంద్రాలలోని సిఎస్‌లు ఐనాల సైదులు, బి. శ్రీనివాస్, వి.సంతోస్, ఎస్.స్వరూప ఉన్నారు. ఆయా సెంటర్లలో డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్‌గా ప్రేమరాణి, తులసి విశ్వాస్, దేశీ పాల్, కవిత రాణిలు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా వ్యవహరించారు.

# 'తల్లి ప్రేమ' లఘుచిత్రం ఆవిష్కరణ

**- ధరణిపై మాతృప్రేమ అనిర్వచనీయమైన అనుభూతి**

**- కవి, కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు**



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ఈ ధరణిపై తల్లిప్రేమ అనిర్వచనీయమైనదని, అది చెప్పలేని అనుభూతి అని కవి, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఉప్పుకృష్ణంరాజు అన్నారు. ఆదివారం రోజు ఎవిఎస్ఆర్ క్రియేషన్స్ బ్యానర్‌పై భూసాని అనురాధ నిర్మాణ సారథ్యంలో, తిరుక్కోవెల రవి దర్శకత్వం, క్రిష్ణవర్మ ఛాయాగ్రహణంలో రూపుదిద్దుకుంటున్న 'తల్లిప్రేమ' షార్ట్‌ఫిలిం ప్రోమోను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు హాజరై ప్రోమో ఆవిష్కరించిన అనంతరం కేక్‌కట్‌చేసి నటీ నటులకు తినిపించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణంరాజు మాట్లాడుతూ నిర్మల్ జిల్లా కవులు, కళాకారులకు పుట్టినిల్లులాంటిదని, ఇక్కడి కళాకారులు ప్రసిద్ధి చెందినందువల్లే కవులు, కళాకారులెందరో లఘు చిత్రాలలో, చలనచిత్ర రంగంలో తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారన్నారు. వారిని ప్రతీ ఒక్కరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కళాకారులు తీస్తున్న తల్లిప్రేమ లఘుచిత్రం ఎంతో అనిర్వచనీయమైందని, అమూల్యమైందని, ఈ లఘుచిత్రం మాతృమూర్తి అయిన అనురాధ నిర్మించడం అభినందనీయమని తెలిపారు. ఈ లఘుచిత్ర ఆవిష్కరణలో పాల్గొన్న కళాకారులను ఆయన శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమలో డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు, సీనియర్ నటులు అంజయ్య, ధనాలకోట కృష్ణవర్మ, గాది రాజేశ్వర్, తక్కన్న, చారి, అనురాధ, శోభ, వినయ్, అన్సారీ పాష, రమణ, హరికృష్ణ, వాణిశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ర్యాలీని విజయవంతం చేయండి

**- ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు నారాయణగౌడ్**

నిర్మల్ జిల్లా ప్రతినిది, ప్రభాతవార్త :

ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై జేపీ నడ్డా సమక్షంలో బీజేపీలో చేరి నిర్మల్‌కు మొట్టమొదటిసారిగా వస్తున్న ఏలేటి మహేశ్వర్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికేందుకు చేపడుతున్న బీజేపీ ద్విచక్ర వాహన ర్యాలీకి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నం నారాయణగౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కొండాపూర్‌లో గల సేయింట్ థామస్ స్కూల్‌లో నుంచి ప్రారంభమయ్యే ఈ ర్యాలీలో నిర్మల్‌లోని శివాజీచౌక్ మీదుగా బీజేపీ కార్యాలయానికి చేరుకుంటుందని ఆయన తెలిపారు. ఈ ర్యాలీకి నిర్మల్ నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహేశ్వర్‌రెడ్డి అభిమానులు, పెద్ద



సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ప్రహారీగోడ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు

**- అంబేద్కర్ సంఘ కమ్యూనిటి హాల్ ప్రహారీగోడ నిర్మాణ పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ పట్టణంలోని 15వ వార్డు ఈద్గాంలో గల అంబేద్కర్ సంఘ కమ్యూనిటి హాల్ ప్రహారీగోడ నిర్మాణ పనులను ఆదివారం రోజు మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్‌ను పలువురు సంఘ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా



సన్మానించారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సహకారంతో పట్టణంలోని 42 వార్డులలో అభివృద్ధి పనులు, వివిధ సంఘ భవనాలు నిర్మాణాలు చేసుకుంటున్నారన్నారు. ప్రజలు వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, స్థానిక కౌన్సిలర్ నామెడ రమ్య విజయ్, పట్టణ ఉపాధ్యక్షులు నామెడ గజేంధర్‌లు చైర్మెన్‌తో తెలుపడంతో కాలనీలో కాలినడకన పర్యటించి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. రానున్న రోజుల్లో మంత్రి కృషితో నూతన నిర్మాణం చేపట్టి, శాశ్వతంగా సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కారం గంగన్న, మీరా, జగదీశ్వర్, జాన రాజేంధర్, జాన రాములు, బండారి బాలకృష్ణ, నక్క రాజేంధర్, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లాలోని బాసర మండల కేంద్రంలో ఆదివారం రోజు మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వంచారు. బసవేశ్వర జయంతి సందర్భంగా బసవేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కొరకు జ్ఞాన సరస్వతి అమ్మవారం మందిరం ముందర గోదావరి చౌరస్తా వద్ద బసవేశ్వర స్వామి చిత్రపటానికి పూమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి సునీత విశ్వనాథ్ పాటిల్, జడ్పిటిసి వసంత రమేష్, వైస్ ఎంపిపి నర్సింగ్‌రావు, బాసర సర్పంచ్ లక్ష్మణ్‌రావు, బాసర మాజీ సర్పంచ్ రమేష్, బిద్రెల్లి సర్పంచ్ దిగంబర్ పాటిల్, మాజీ సింగిల్‌విండో చైర్మెన్ మాధవ్ పటేల్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షులు శ్యామ్, బిజెవైఎం జిల్లా జనరల్ సెక్రటరీ సాయినాథ్ పటేల్, స్థానిక బీజేపీ నాయకులు సాయినాథ్, సంజీవ్‌రావు దేశాయ్, బాసర లింగాయత్ సమాజ్ అధ్యక్షులు శంకరన్న, బాసర గ్రామస్థులు, మండల లింగాయత్ సోదరులు పాల్గొన్నారు.

## ఐదో రోజుకు చేరిన వివోఏల సమ్మె

ముధోల్, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన ముధోల్ లోని ఎంపిడివో కార్యాలయం ఎదుట వివోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె ఐదోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆదివారం రోజు నిరవధిక సమ్మెలో వివోఏలు బతుకమ్మ ఆడుతూ తమ సమస్యలను ప్రభుత్వానికి విన్నవించారు. అనంతరం మండల అధ్యక్షులు కమిళ రాజు మాట్లాడుతూ ఐకెపిలో పనిచేస్తున్న విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగభద్రత కల్పించాలని అన్నారు. కనీస వేతనం 26000 రూపాయలు ఇవ్వాలని, పీఆర్సీ అమలు చేయాలని, ప్రమాదభీమా 20 లక్షలు చెల్లించాలని, ఆరోగ్యభీమా 10 లక్షలు కల్పించాలని, అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రతీనెల వేతనాలు వివోఏల వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాలని, వివోఏలపైన మహిళా సంఘాల ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున ఎస్‌హెచ్‌లకు వివిఎస్ఆర్, అభయహస్తం డబ్బులు చెల్లించాలని, ఎహెచ్,విఓ లైవ్ మీటింగ్ రద్దుచేయాలని, అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషణ్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కెర్బా, కోశాధికారి శ్రీలత, వివోఏలు ఓమేష్, రమాదేవి, సునంద, పోశెట్టి, రాజు, ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త



## భైంసా మార్కెట్ కమిటి చైర్మెన్‌కు సన్మానం

ముధోల్, ప్రభాతవార్త :



ఇటీవల భైంసా మార్కెట్ కమిటి చైర్మెన్‌గా రాజేష్‌బాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా విట్టోలి తాండ గ్రామస్థుల ఆధ్వర్యంలో ఆదివారం రోజు రాజేష్‌బాబును వారి నివాస స్థలంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజేష్‌బాబును శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ ముధోల్ మండల అధ్యక్షులు రాథోడ్ కాంతారావు, గ్రామ పెద్దలు రాథోడ్ శ్యామ్, రాథోడ్‌పాండు, జాదవ్ సంపత్, పవార్ పాండు, దేవిదాస్, పవార్ లక్ష్మణ్, రాథోడ్‌బాబు, ఆడె మోజీరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆష్టలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండలంలోని ఆష్ట గ్రామంలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గౌతమ బుద్ధుడు, భారత రాజ్యాంగ నిర్మాత చిత్రపటాలకు దీపధూప పూజలు నిర్వహించి పంచశీల జెండాను ఎగురవేశారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పించాలరని, యువత మహనీయుల జీవిత చరిత్రను విధిగా చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, స్థానికులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో అందరూ సమానులే

ముధోల్, ప్రభాతవార్త :



సమాజంలో కుల, మత, బేదాలు లేకుండా అందరూ సమానులేనని చాటిచెప్పిన మహనీయుడు బసవేశ్వర మహారాజ్ అని మాజీ ఎంపిటిసి పోతన్నయాదవ్ అన్నారు. ఆదివారం ముధోల్ మండల కేంద్రంలో వీరశైవలింగాయత్, లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా శ్రీ బసవేశ్వర 890వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా మహాత్మా బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి పోతన్నయాదవ్ మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు సమాసమాజ స్థాపన కోసం పోరాటం చేశాడని, ఆయన బోధనలు స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సోమేష్ పటేల్, శంకుపటేల్, సంజు పటేల్, మారుతి , కపాటే పోతాజి పటేల్, రవి, శివనాథ్(బంటి) పటేల్ పాల్గొన్నారు.

# ఘనంగా మహనీయుల జయంతి ఉత్సవాలు

**-మాదిగ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి**

**-మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ**

నస్పూర్, ప్రభాతవార్త

మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం నస్పూర్ ప్రెస్‌క్లబ్ హాల్‌లో జరిగిన సమావేశంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. మహనీయులు చూపిన బాటలో మాదిగ హక్కుల దండోరా పని చేస్తుందని అన్నారు. మాదిగలు వెనుక బటుతనానికి గురవుతున్నారని, మాదిగ జాతి హక్కులు, ఐక్యత కోసం సంఘాలు, పార్టీలకతీతంగా కలిసి రావాలని కోరారు. అన్ని రాజకీయ పార్టీలు మాదిగ జనాభాకు అనుగుణంగా ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కూడళ్లలో మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయాలన్నారు. అంబేద్కర్ స్టడీ సర్కిల్, కళా వేదికల ఏర్పాటు కోసం 5ఎకరాల భూమిని కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు రామగిరి శ్రీపతి, మాజీ ఎంపీటీసీ కొండ్ర లింగయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, మాజీ ఎంపీటీసీ కొప్పర్తి రాజం, మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షుడు కడారి రమేష్, నాయకులు ప్రవీణ్, కొండ్ర ఉదయ్, అట్కాపురం సమ్మయ్య, సీపెల్లి సాజన్, కిరణ్ విజయ్ కుమార్, రాయమల్లు పాల్గొన్నారు.





# రాజకీయలకు అతీతంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**-మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు**

**-ట్రస్ట్ ఆధ్వర్యంలో మంచి నీటి ట్యాంకర్లు ప్రారంభం**

నస్పూర్, ప్రభాతవార్త

రాజకీయాలకు అతీతంగా రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు తెలిపారు. వేసవిలో తాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్న నస్పూర్ పట్టణంలోని పలు ప్రాంతాల్లోని ప్రజలకు నీటి సరఫరా అందించేందుకు కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరు మంచి నీటి ట్యాంకర్లను కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికి ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నీరు అందించాల్సిన దుస్థితి ఎందుకు ఏర్పడిందో నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన దివాకర్ రావు ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. ప్రజలు నీటి సమస్యతో ఇబ్బంది పడవద్దనే భావంతో కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సురిమిళ్ల వేణు, కాంగ్రెస్ కౌనిసలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సహాయం అందించి ఔదార్యం చాటుకున్న బాల్యమిత్రులు

దండేపల్లి, ప్రభాతవార్త



వారంతా చిన్ననాటి స్నేహితులు కలిసి మెలిసి ఆటలాడుకుంటూ చదువుకున్నారు. పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితలలో స్థిరపడ్డారు ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో అకాల మృతి చెందాడన్న విషయం తెలిసి చలించిపోయారు ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలావాలని సంకల్పిం చుకుని మిత్రులంతా కలిసి చేతనైనంత సాయాన్ని అందించాలని నిర్ణయించారు. ఈ మేరకు నగదును సేకరించిన మొత్తాన్ని మిత్రుడి భార్యకు అందజేశారు. వివరాల్లోకి వెళ్తే దండేపల్లి మండలంలోని గుడిరేవుకు చెందిన కాంతయ్య గత ఆరు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు మృతుడికి భార్య, కూతురు, కొడుకు ఉన్నారు. దండేపల్లిలో పదవతరగతి 1996-97లో చదువుకున్నాడు ఈ బ్యాచ్‌కి చెందిన బాల్యమిత్రులంతా కలిసి మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్నారు ఆ కుటుంబానకి సాయం చేయాలనే సంకల్పంతో రూపాయాలు ముప్పై ఐదు వేలును సేకరించారు ఆ నగదును తమ స్నేహితుడి భార్యకు బాండ్ రూపంలో ఆదివారం అందజేసి తమ స్నేహన్ని చాటుకున్నారు.

# ప్లంబర్ అసోసియేషన్ సంఘ సభ్యులకు ఈద్ మిలా ప్రోగ్రామ్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి ప్లంబర్ అసోసియేషన్, సంఘ సభ్యులకు ఈద్ మిలా ప్రోగ్రామ్‌ని ప్లబ్ సంఘ అధ్యక్షుడు అబ్దుల్ జావిద్ ఆదివారం ఏర్పాటు చేసి ఆలాయ్ బలాయ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంఘ సభ్యులతో కలిసి అందరం ఒకటేనని అందరి పండుగలు ఒకటే సిద్ధాంతంను కలిసి మెలసి ఉండడమే సిద్ధాంతమని అందువల్లే ఇటువంటి కార్యక్రమమని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లంబర్ సంఘ అధ్యక్షుడు అబ్దుల్ జావిద్, ఎంబిఎ ఎంబిఎ షకీల్, జి.యాదగిరి, తలారి శ్రీను, రాము, ఫైసల్, ఇలియాస్, కనకయ్య, ముజిబ్, రియాజ్, ముఖిమ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఎంపిటిసి తాగునీరు ఏర్పాటు

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని చిన్నలింగాపూర్‌లో పెద్దమ్మతల్లి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఎంపిటిసి బైరినేని రాము 100 కూల్ వాటర్ బబుల్‌లు ఏర్పాటు చేయగా ఎంపీపీ పడగల మానస, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు కోడి అంతయ్య హాజరై ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండతీవ్రతను దృష్టిలో ఉంచుకొని భక్తులకు తాగునీరును ఏర్పాటు చేసిన రామును వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అవినాష్‌రెడ్డి, ఎంపిటిసి బైరినేని రాము, మాజీ ఏఎంసి డైరెక్టర్ రాజేశ్వరరావు, మాజీ ఎంపిటిసి శాగ దేవేందర్, ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

# లయన్స్ కేంద్రం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

దండేపల్లి, ప్రభాతవార్త



మండలంలోని మేదరిపేటలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జాబు సుగుణాకర్ మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉంటున్నాయని చలివేంద్రం ఏర్పాటు వల్ల ప్రయణికులకు, స్థానికులకు దాహం తీరుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి రాజన్న, కోశాధికార్శి మాదంశెట్టి మల్లికార్జున్, ఉపాధ్యక్షులు కుంచె కిషన్, కొండు జనార్ధన్, రాస శేఖర్, కోండు రామన్న, బూసిరాజు రాజన్న, పాత శ్రీనివాస్, కొత్త శ్రావణ్, ఎనగందు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# అంధకారంలో సీతంపేట ఎస్సీ కాలనీ

**- పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు**

**- ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

ముత్తారం, ప్రభాతవార్త.

శనివారం గాలి వాన బీభత్సానికి ముత్తారం మండలం సీతంపేట గ్రామంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ స్తంభ విరిగి పడింది. దీంతో కాలనీవాసులు అంధకారంలో మగ్గుతున్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ స్తంభం విరిగిపడిపోయిందని, వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని గ్రామ సర్పంచ్ పులిపాక నగేష్ విద్యుత్ శాఖ ఎఇకి సమాచారం ఇచ్చి ఇంత వరకు చర్యలు తీసుకోలేదని తెలిపారు. తాను దళిత సర్పంచ్‌ననే వారు వివక్ష చూపుతున్నారని అన్నారు. వెంటనే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హెచ్చరించారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధరకు అమ్ముకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సుద్దాల, కొదురుపాక, కనుకుల గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతుల కొరకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆర్థిక ఎదిగేందుకు తోడ్పాటు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి జిల్లా అధ్యక్షుడు కాసర్ల అనంత రెడ్డి, ఎంపిపి పొన్నమనేని బాలాజీ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్, సింగల్ విండో చైర్మన్‌లు గడ్డం మహిపాల్ రెడ్డి, దేవరనేని మోహన్ రావు, కోట వీణ, రాజమల్లారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రైతులున్నారు.

# గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**- జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు**

*కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :*

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యంతో పాటు అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. ఆదివారం మండలంలోని కోసిని, ఊట్‌పల్లి, రేగులగూడ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతీ పల్లెను అభివృద్ధి చేసే లక్ష్యంతో సీఎం కేసిఆర్ గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా మండలంలోని ఊట్‌పల్లి, రేగులగూడ గ్రామాల్లో 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం, మినీ హెల్త్ సెంటర్,స్కూల్ బిల్డింగ్ మరమ్మతు పనులకు భూమిపూజ



చేసినట్లు తెలిపారు. అదే విధంగా కోసిని గ్రామంలోని చెరువు కట్టపై బీటి రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఆయా కార్యక్రమాల్లో కాగజ్‌నగర్ మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, కోసిని గ్రామ సర్పంచ్ నగునూరి శ్రీనివాస్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులు ఐక్య పోరాటానికి సిద్ధం కావాలి

*ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :*




ఆర్టీసీ కార్మికులు ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని సీఐటియూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అల్లూరి లోకేష్, ముంజం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. టీఎస్ ఆర్టీసిలో సంస్కరణలు అమలు చేయడాన్ని కార్మిక సంఘాలు ప్రతిఘటించకుండా ఉండటం కోసం సంఘాలపై ఆంక్షలు విధించారని తెలిపారు. కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టిలో తీసుకొని పోయేందుకు ఉన్న అన్ని మార్గాలను మూసివేశారని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం యూనియన్లుగా ఇచ్చే వినతిపత్రాలను కూడా డిపో మేనేజర్లుతో సహా అధికారులు తీసుకోవడం లేదని వాపోయారు. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు పోరాటం చేస్తుంటే రాజకీయ పార్టీలు, ఇతర సామాజిక శక్తులు ఆ పోరాటాలకు మద్దతుగా నిలబడతాయని పేర్కొన్నారు. 55 రోజుల ఆర్టిసి సమ్మె, 104 రోజులు ఆశా కార్మికుల సమ్మె, 116 రోజులు వీఆర్ఏల సమ్మె తదితర అన్ని ముఖ్యమైన పోరాటాల సందర్భంలోనూ వామపక్షాలు సంపూర్ణ మద్దతును ఇచ్చాయని గుర్తు చేశారు. ఆర్టీసి ప్రైవేటు పరం కాకుండా కాపాడుకోవడం కోసం, పని పరిస్థితులలో మార్పుకోసం, వేతన ఒప్పందాల కోసం ఆర్టీసి కార్మికులు ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలన్నారు. ఆర్టీసి కార్మికులు చేసే పోరాటాలకు సీఐటీయూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యాక్షులు రాజేందర్, కృష్ణమాచారిలు పాల్గొన్నారు.

# రామాలయ నిధుల దుర్వినియోగంపై పూర్తి స్థాయిలో విచారణ

**-బీజేపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్**

*రెబ్బెన ,ప్రభాతవార్త :*



రెబ్బెన మండల గోలేటిలోని శ్రీ కొండ రామాలయంలో పది లక్షల రూపాయల నిధుల దుర్వినియోగానికి, అక్రమాలకు పాల్పడిన ఆలయ సెక్రటరీ పై పూర్తిస్థాయిలో విచారణ చేసి డబ్బులు రికవరీ చేయాలని బీజేపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. బీఎంఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గోలేటిలోని కోదండ రామాలయంలో గత 6 సంవత్సరాల నుండి కమిటి సభ్యులకు , భక్తులకు ఎలాంటి లెక్కలు చెప్పకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్న ఆలయ సెక్రటరి, టీబీజికేఎస్, ఏఐటీయూసి నాయకులతో కలిసి మూడు లక్షల నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. అలాగే రామాలయానికి సంబంధించినటువంటి సుమారు 7 లక్షల రూపాయలు లెక్కలు చూపడం లేదని, దాదాపుగా 10లక్షల నిధుల దుర్వినియోగానికి పాల్పడిన ఆలయ సెక్రటరీపై క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు. గుడి నిదుల లెక్కలు చూపెట్టమనడంతో సింగరేణి కార్మికులకు గోలేటి ప్రజలకు విభజించి, విభేదాలు సృష్టిస్తున్నాడని ఆరోపించారు. సింగరేణి స్థలాలుగా చెప్పున్నటువంటి భూములు గతంలో గోలేటిలోని ప్రజలు సింగరేణికి ఇచ్చిన విషయం మర్చిపోవద్దని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ సమావేశంలో బీఎంఎస్ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి మారేపల్లి అంబేద్కర్, పట్టణ అధ్యక్షులు బత్తిని రమేష్ , ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేష్, ఉపాధ్యాక్షులు దోంగ్రి లక్ష్మయ్య, పార్వతి ప్రసాద్, పోలింగ్ బూత్ అధ్యక్షులు ఇందూరి నాగేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపి వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

*కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :*



ఐకేపి వివోఏ ఉద్యోగు సంఘం (సీఐటియూ అనుబంధం) ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ పట్టణంలోని మహిళా సమాఖ్య కార్యాలయం ఎదుట మండల ఐకేపి విఓఏలు చేపట్టిన సమ్మె కొనసాగుతుంది. ఆదివారం నాటికి 7వ రోజుకు చేరుకుంది. సమ్మెలో సీఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఐకేపి వీఓఏల సమస్యలు పరిష్కరించాలని, అర్హులైన వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కనీస వేతం రూ. 26 వేలు ఇవ్వాలని, 10లక్షల సాధారణ భీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని, సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని , జాబ్ కార్డులతో సంబంధం లేని ఆన్‌లైన్‌లో పనులతో సహా ఇతర పనులు చేయించరాదని తదిత సమస్యల సాధన కసోం నిరవధిక సమ్మె కొనసాగుతుందని సమ్మె విజయవం చేసేందుకు అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపి వీఓఏ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు ధన్‌రాజ్, కార్యదర్శి అంకయ్య, మండల నాయకులు లలిత, తిరుపతి, మోహన్, రామ్ చెందర్, సంధ్య, గీత, తదితరులు పాల్గొన్నారు.

### కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*

కార్పోరేట్ పాఠశాలకు ధీటుగా అన్ని వసతులతో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు మండల నోడల్ అధికారి చంటి గంగారం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డిలు అన్నారు. గంభీరావుపేట మండలం గజసవింగవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం తొలిమెట్టులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్యతో పాటు మానవీయ విలువలు పెంపొందించడం జరుగుతుందని అన్నారు.

## కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

### అనుమాస్పదంగా ఒకరి మృతి

*ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :*



అనుమానస్పదంగా ఒకరు మృతి చెందిన సంఘటన ఆసిఫాబాద్ మండలంలో చోటు చేసుకుంది. ఆదివారం ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫాబాద్ మండలం ఇటిక్యాల గ్రామాలని చెందిన జంపాల నరేష్(35) మంగలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ప్రతీ రోజు లాగానే ఆదివారం ఉదయం 7 గంటలకు ఊర్లోకి పని నిమిత్తం వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో ఇంటి ముందు ఆకస్మాత్తుగా కింద పడి పోయాడు. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆసిఫాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు అతన్ని పరిశీలించి మృతి చెందాడని కుటుంబ సభ్యులకు తెలిపారు. మృతుడి అన్ని సుభాష్ ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి పోస్టుమార్టం చేశారని వచ్చిన రిపోర్టును బట్టి వివరాలు తెలుస్తాయని ఎస్ఐ పేర్కొన్నారు.

### జిల్లా అగ్రి ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కమిటి ఎన్నిక

*ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :*

కుమ్రం భీం ఆసిఫాబాద్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కమిటి ఎన్నుకోవడం జరిగిందని అసోసియేషన్ కమిటి సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కంపెనీలలో పని చేస్తున్న సీడ్స్, ఫెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్స్ వ్యవసాయ సంబంధిత అగ్రి ఉద్యోగులు నూతనంగా అసోసియేషన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. ఈ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కవ్వల మహేందర్, వైస్ ప్రెసిడెంట్ ఎరుకుల్ల సునిల్, జనరల్ సెక్రటరి కొండపర్తి తిరుపతి, జాయింట్ సెక్రటరి భటుపల్లి సంతోష్, ట్రెజరీ లోనారే రాజేందర్, ఎక్జిక్యూటీవ్ మెంబర్ జాడి రాజేష్, ఆరీఫ్ ఖాన్‌ను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాలకు చెందిన అగ్రి ఎంప్లాయిస్ పాల్గొన్నారు .

### వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

*ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :*



వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని చేపట్టిన సమ్మె కొనసాగుతుంది. ఆదివారం సమ్మె ఏడో రోజు భాగంగా వీఓఏలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీచాలనీ వేతనాలతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వివోఏలను దృష్టిలో ఉంచుకొని కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మెలో మండలంలోని వీఓఏలు , తదితరులు పాల్గొన్నారు.

### ఈటెల రాజేంధర్ బేషరత్‌గా రేవంత్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలి

*మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :*

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేంధర్ చేసిన తప్పుడు ఆరోపణలకు బేషరత్‌గా రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే రాజేంధర్ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పట్టణా ధ్యక్షుడు మహ్మద్ ఖుతు బోద్దిన్ పాషా డిమాండ్ చేశారు.

# సేవే లక్ష్యం... దారులు భిన్నం

## ఆదర్శంగా నిలుస్తున్న బ్లూ బీమ్ యూత్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:





సాయం చేయాలనుకునే మనసున్నవాళ్లు చాలా మందే ఉంటారు. ఆచరణలో దిగేవాళ్లు మాత్రం అతికొద్దివందే. అదే కోవలో బ్లూ బీమ్ యూత్ సభ్యులు నడుస్తున్నారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఆకలితో ఉన్న పేదవారికి ఇంత అన్నం పెట్టినప్పుడు ఆ యూత్ సభ్యుల కడుపు నిండిపోతోంది. రోడ్డు పక్కన ఎక్కడో నాటిన మొక్కకు పూచిన పువ్వు అందంగా వికసించినప్పుడు ఆ యూత్ వాళ్ల మనసు ఆనందంతో ఉప్పొంగిపోతుంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న అభాగ్యుడిని కాపాడినప్పుడు యూత్ సభ్యుల కళ్లల్లో వెలుగు కనబడుతుంది. ఆత్మహత్య వరకు వెళ్లిన ఓ విద్యార్థి మళ్లీ పుస్తకాలు పట్టుకొని చదువుకోవడానికి పాఠశాలకు కళాశాలకు వెళ్లినప్పుడు ఆ యూత్ వాళ్ల ముఖాలు సంతోషంతో వికసించిపోతాయి. స్వతంత్ర సమరయోధులవి బహుజన ఉద్యమ నాయకులు ఎంతో సేవలందించి మనకోసం వాళ్ల కుటుంబాన్ని వాళ్లని సైతం త్యాగం చేసి అమరులైన వారందరిని వారి జయంతిలకు వర్ధంతిలను స్మరించుకుంటూ ఆ యూత్ చేసే కార్యక్రమాలు అంతా ఇంతా కావు. మండలంలో, గ్రామంలో ఎక్కడైనా ఏదో ఒక సేవా కార్యక్రమం చేసి ఆ మహనీయుల గురించి తెలుసుకొని వారి బాటలో నడవాలని సూచిస్తారు. ఆ యూత్ వాళ్లు నమ్మే దేవుడు మహా నాయకుడు ఎవరో కాదు.. ఆయూత్ వాళ్ల ప్రతి ఇంట్లో ఆయన ఫొటో దేవుడి పక్కన పెట్టుకుంటారు. ఆ నాయకుడు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతి రోజుల ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు సాగుతున్నారు. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండల కేంద్రంలో గల బ్లూ బీమ్ యూత్ గత మూడు సంవత్సరాల నుంచి తలమడుగు గ్రామంలో మండలంలో అనేక సేవా కార్యక్రమాలు, అనేక అవగాహన కార్యక్రమాలు చేస్తున్నారు. బ్లూ బీమ్ యూత్ వార్షికోత్సవం రెండుసార్లు తలమడుగు మండలంలోని సాయిలింగి గ్రామంలో గల వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఒకసారి ఏమో సుంకిడి గ్రామం దగ్గర ఉన్న బుద్ధ విహార్‌లో పలు ఆలహారాలు అందజేశారు. ప్రత అంబేద్కర్ జయంతికి వారి కాలనీలలో అన్నదాన కార్యక్రమం అవగాహన సదస్సును ఏర్పాటు చేసి అంబేద్కర్ జయంతిని అంగరంగ వైభవంగా కనువిందుగా అ మహనీయుని జయంతి రోజు ఆయనకు ఆ యూత్ సభ్యులు ఆ కుటుంబాలు ప్రతి ఒక్కరూ అంబేద్కర్ పుష్పాలు అర్పించిన ఘన నివాళులు పలికారు. వాళ్ల గుండెల్లో జై బీమ్ అనే నాదం కష్టపడి చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని సాంకేతిస్తుంది. మహిళా దినోత్సవం రోజు బ్లూ బీమ్ యూత్ ఆధ్వర్యంలో మహిళ ప్రజా ప్రతినిధులకు అధి కారులకు ఆత్మీయ సమ్మేళనం చేసి వారికి ఘనంగా సత్కరించారు. ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి ఏదైనా సమస్య ఉంటే చెప్పండని అడగగా ఆయూత్ సభ్యులు ఒక బోరు కావాలని, నీటి సమస్య కొంత ఉందని అన్న వెంటనే స్పందించిన జడ్పీటీసీ కొన్ని రోజుల్లోనే చేతిపంపు బోరింగ్‌ను బిగించారు. ఆ గ్రామంలో ఉన్న ప్రజల కోసం ఒక రోజు ఉచిత కంటి సమస్యలపై డాక్టర్లతో మాట్లాడి కంటి శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వారు చేసిన సేవలకు స్థానిక సర్పంచ్ కళ్లెం కరుణాకర్‌రెడ్డి కూడా కదిలిపోయి కొంత ఆర్థిక సాయాన్ని అందజేసి మీ యూత్ చేసే సేవా కార్యక్రమాల్లో దీన్ని వినియోగించండి తెలుపగా వచ్చిన సాయంతో ఆ యూత్ అధ్యక్షుడు ఆదేశాల మేరకు యూత్ సభ్యులందరూ తలమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బెడ్ షీట్లను పంపిణీ చేశారు. ఆ యూత్ సభ్యుల డబ్బులతో కూడా రెండు, మూడు సార్లు ఆ ప్రాథమిక పాఠశాలలో బెడ్ షీట్లనను డాక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేయించారు. ఇటీవల కంటి వెలుగు రెండన దశ ప్రారంభం కార్యక్రమంలో గర్భిణీచ చిన్నారులు వాళ్ల తల్లులు ఆ సమావేశానికి వచ్చి టైం కాస్త ఎక్కువ కావడంతో వెంటనే ఆ యూత్ సభ్యులు ముందుకు వచ్చి ఆ సమావేశంలో ఉన్న 100 మందికి పండ్లు ఫలహారాలను అందజేసి ఉదారతను చాటుకున్నారు. వాళ్ల పుట్టిన రోజులు వాళ్ల కుటుంబ సభ్యుల పుట్టిన రోజు కూడా ఆ రోజు ఏదో ఒక సేవ కార్యక్రమాలు లేదా మొక్కలు నాటడం దగ్గర్లో ఉన్న వృద్ధాశ్రమంలో పండ్లు ఫలహారాలు లేదా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. వాళ్లు చేసే సేవా కార్యక్రమాలు గ్రామస్తులను మండల వాసులనను ఉత్తేజ భరితం చేస్తున్నారు. మండలంలోని నాయకులు, అధికారులు కూడా ఈయూత్‌కు ప్రశంసలు కురిపించాయి.



### యూత్ సభ్యుల సహకారంతో ముందుకెళ్తున్నాం..

**-బ్లూ బీమ్ యూత్ అధ్యక్షులు గొంటిముక్కుల ప్రేమేందర్**

మా బ్లూ బీమ్ యూత్ చేసే సేవ కార్యక్రమాలు విజయవంత మవు తున్నాయి. మా యూత్ సభ్యుల ప్రతి ఒక్కరి సహాయ సహకారాలతోనే ముందుకెళ్తున్నాం. ఇక ముందు కూడా అనేక సేవ కార్యక్రమాలు చేస్తుంటాం. మహిళలపై గౌరవాన్ని పెంచే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నాం.

## ఫిట్ కమిటీ నాయకుల పరిచయం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ ఇంక్లయిన్ మెనేజర్‌కు బిఎంఎస్ యూనియన్ ఫిట్ కమిటీ నాయకులను ఆదివారం పరిచయం చేశారు. బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, ఆర్జీ 1 ఉపాధ్యక్షులు ఆకుల హరిన్, డివిజన్ కార్యదర్శి వై.కోటయ్య, కేంద్ర కమిటీ సభ్యులు మాదాసి రవీందర్‌లు హాజరై ఈ సందర్భంగా మెనేజర్‌కు ఫిట్ కమిటీని పరిచయం చేశారు. కార్యక్రమంలో పెంచాల వెంకటస్వామి, జెల్ల తిరుపతి, కార్యనిర్వహణ కార్యదర్శులు ఆకుల కోటేష్, పింగిలి అజయ్ ఉన్నారు.

## ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయండి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

సిపిఐ పార్టీ జాతీయ సమితి పిలుపు మేరకు ఈనెల 16 నుంచి 27వరకు జరుగుతున్న ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి ఉస్మాన్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సిపిఐ జాతీయ పారీట ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో నేడు సాయంత్రం ఐదు గం.లకు జరిగే ప్రజా చైతన్య యాత్రలో సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్‌రెడ్డి పాల్గొంటారాని తెలిపారు. ప్రజా చైతన్య యాత్రలో అన్ని గ్రామాల ప్రజలు పాల్గొని ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు ఘన సన్మానం

ముత్తారం (కమాన్‌పూర్), ప్రభాతవార్త.



కమాన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాజలింగు, వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, డైరెక్టర్ పెండ్లి నారాయణలను కమాన్‌పూర్ ఎంపిపి రాచకొండ లక్ష్మి రవి దంపతులు ఆదివారం శాలువాలతో సత్కరించి, ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్‌లు ఆకుల ఓదెలు, తాటికొండ శంకర్, బొల్లపల్లి శంకర్ గౌడ్, రైతు బంధు సమితి గుండారం కన్వీనర్ బొల్లపల్లి శంకర్ గౌడ్‌తోపాటు బిఆర్ఎస్ నాయకులున్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## బీజేపీ బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆదివారం రోజు నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని, ఇటీవల కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి చేరిన మహేశ్వర్‌రెడ్డి మొట్టమొదటిసారిగా నిర్మల్‌కు వస్తున్న సందర్భంగా సోన్ మండల బీజేపీ అధ్యక్షులు మ్యాక ప్రేమ్‌కుమార్ తెలిపారు. మహేశ్వర్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలుకుతూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సోన్ మండలంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహేశ్వర్‌రెడ్డి అనుచరులు, అభిమానులు సోమవారం రోజు సాయంత్రం 4 గంటల వరకు గంజాల్ టోల్‌ప్లాజా వద్దకుచేరుకోవాలని కోరారు. మిగతా మండలాల వారు కొండాపూర్ బైపాస్ వద్దకు చేరుకుంటారని తెలిపారు. బీజేపీకి మద్దతుగా ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున ఈ ర్యాలీకి తరలివచ్చి విజయవతం చేయాలని సోన్ మండలంలో నిర్వహించిన బీజేపీ సమావేశంలో వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బసవేశ్వరుని ఆశయాలు అందరికీ ఆదర్శనీయం

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



బసవేశ్వరుని ఆశయాలు మనందరికీ ఆదర్శనీయమని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన బసవేశ్వరుని జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజల్వన చేసి, బసవేశ్వర చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. హైందవమత్నాఇన్ని సంస్కరించిన ప్రముఖులలో బసవేశ్వరుడు ఒక్కరని, ప్రజలంతా విశ్వగురువు అని పిలుస్తారని, బసవేశ్వరుడు కుల వ్యవస్థ, వర్ణ బేధం, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించారని ఎమ్మెల్యే అన్నారు. మహనీయుని బోధనలు ప్రజలంతా పాటించాలని, మంచి మార్గంలో నడవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓదెల జడ్పిటిసి గంట రాములు, ఇన్‌ఛార్జి అధికారి నాగలేశ్వర్, కలెక్టరేట్ ఎఓ కెవై ప్రసాద్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, ప్రజా ప్రతినిధులు, వివిధ బిసి సంఘ నాయకులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## జనశక్తి నేత కూర రాజన్నను కలిసిన భూమేష్

చందుర్తి, ప్రభాతవార్త :

జనశక్తి కేంద్ర కమిటీ మాజీ కార్యదర్శి కూర రాజన్నను బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పిట్టల భూమేష్ ఆదివారం కలిశారు. వేములవాడ నియోజకవర్గంలో తాజా రాజకీయ పరిస్థితులపై రాజన్నతో చర్చించినట్లు పిట్టల భూమేష్ తెలిపారు. రాజన్న ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# నష్టపోయిన బాధితులను అదుకుంటాం..

### -జడ్పీ చైర్మన్ అరుణ

కోనరావుపేట,ప్రభాతవార్త

ఆకాల వర్షంతో నష్టపోయిన బాధితులను అదుకుంటామని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ అన్నారు. ఆదివారం కోనరావుపేట మండలం గోవిందరావుపేట, బావుసాయిపేట గ్రామాల్లో ఆకాల వర్షంతో నష్టపోయిన బాధితులను ఆమె పరామర్శించారు. నష్టపోయిన పంట పొలాలను, కూలిన విద్యుత్ స్తంభాలు,ట్రాన్స్ ఫార్మర్లను పరిశీలించారు. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధితులు ఎవరూ కూడా ఆందోళన చెందవద్దనీ, ఉన్నతాధికారులతో మాట్లాడి నష్ట పరిహారం త్వరలోనే అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. బాధిత కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ అండగా నిలుస్తుందన్నారు. అనంతరం నష్టపోయిన వాటి పై వెంటనే సర్వే చేయించి, పరిహారం అందించాలనీ అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఆయన వెంట సర్పంచ్‌లు గంగాధర్, రజిత, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, పాక్స్ చైర్మన్ బండ నర్సయ్య, సంకినేని రామ్మోహన్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, అధికారులు, నాయకులు ఉన్నారు.

## అత్యాధునిక టెక్నాలజీ సాయంతో సెల్‌ఫోన్ రికవరీ..బాధితునికి అందజేత

తంగళపల్లి, ప్రభాతవార్త :



అత్యాధునిక టెక్నాలజీ సీఈఐఆర్ అప్లికేషన్ సాయంతో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బాధితునికి అప్పగించారు తంగళపల్లి పోలీసులు. ముస్తాబాద్ మండలం పోతుగల్‌కు చెందిన మామిండ్ల రాజు అనే వ్యక్తి జనవరి 10, 2023 న గండిలచ్చపేట గ్రామంలో దారి మధ్యలో తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. సదరు వ్యక్తి తంగళపల్లిలో ఫిరానయదు చేయగా నూతన టెక్నాలజీ సిఈఐఆర్‌ని ఉపయోగించి మొబైల్ దుబ్బాక మండలం చెల్లాపూర్‌లో ఉందని గుర్తించి పోలీసులు ఫోన్‌ను స్వాదీనం చేసుకొని బాధితునికి అందించారు. ఈ సందర్భంగా తంగళపల్లి ఎస్ఐ మాట్లాడుతూ సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిష్టర్(సిఈఐఆర్) అప్లికేషన్ ద్వారా చోరీకి లేదా పోగొట్టుకున్న మొబైల్‌ను వెతికిపట్టుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. మొబైల్ ఫోన్ పోతే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సాంబశివరావు, నరేందర్ ఉన్నారు.

## ఇల్లు కూలిన బాధితులకు డబుల్ బెడ్‌రూం ఇయ్యాలె..

### -ఆకాల వర్షంతో నష్టపోయిన బాధితులకు పరామర్శ

### -పంట నష్టపరిహారం చెల్లించాలి

### -బీజేపీ జిల్లా కార్యదర్శి సురేందర్‌రావు

కోనరావుపేట,ప్రభాతవార్త



ఆకాల వర్షంతో కూలిన ఇల్లు బాధితులకు వెంటనే డబుల్ రూం మంజూరు చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు డిమాండ్ చేశారు. ఆదివారం కోనరావుపేట మండలం బావుసాయిపేట, వట్టిమల్ల గ్రామాల్లో పర్యటించారు. రాత్రి కురిసిన ఆకాల వర్షాలతో కోళ్ల ఫాం షెడ్, కూలిన ఇల్లు, నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలతో కలిసి పూరి గుడిసేలో నివాసం ఉంటున్న మహిళకు, రాత్రి కురిసిన ఆకాల వర్షాలతో నేలమట్టం కావడంతో నిల్వ నీడ లేకుండా పోయిందన్నారు. ఇప్పటి వరకు కోనరావుపేటలో ఒక్క డబుల్ బెడ్‌రూం ఇవ్వలేదని, ఇప్పటికైనా ఇల్లు కూలిన బాధితులకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆకాల వర్షంతో నేలమట్టం అయిన పంటలకు వ్యవసాయాధికారులతో సర్వే చేయించి, ఎకరం పొలానికి రూ. 25 వేలు నష్టపరిహారం అందించాలన్నారు. బాధితులకు అండగా బీజేపీ పార్టీ నిలుస్తుందన్నారు. వారి పరిహారం అందించే వరకు తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతమన్నారు. ఆయన వెంట బీజేపీ నాయకులు ఉన్నారు.

## ఆశ్రమ పిల్లలకు పండ్ల పంపిణీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



అక్షయ తృతీయ సందర్భంగా భవానీ గార్డెన్స్ గ్రూప్ మహిళలు గోదావరిఖనిలోని అమ్మ పరివార్ ఆశ్రమంలోని పిల్లలకు ఆదివారం పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. చేశారు. సమాజ సేవలో భాగంగా పిల్లలకు తమంతు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గ్రూప్ మహిళలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని ఈ సందర్భంగా మహిళలు అన్నారు. కార్యక్రమంలో గ్రూప్ మహిళలు పాల్గొన్నారు.

## రెండు బైక్‌లు ఢీ..

### -ముగ్గురికి తీవ్రగాయాలు

### -పోలీసు వాహనంలో క్షతగాత్రులను తరలింపు

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం నిజామాబాద్ ఎల్లమ్మ ఆలయ వద్ద రెండు బైక్‌లు ఢీ కొట్టుకోవడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లమ్మ ఆలయం వద్ద సిరిసిల్ల-కోనరావుపేట ప్రధాన రహదారి పై రెండు బైక్‌లు ఎదురు ఎదురు ఢీ కొట్టడంతో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో పోలీసులకు స్థానికులు సమాచారం అందించడంతో ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకోని పోలీసు వాహనంలో సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించి, వైద్య సేవలందిస్తున్నారు. కాగా క్షతగాత్రులు కోనరావుపేట, బొల్లారం గ్రామాలకు చెందిన వారుగా పోలీసులు పేర్కొన్నారు.

## నష్టపోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం అందిస్తుంది

### - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లా మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



నష్టపోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం అందిస్తుందని, రైతులు ఎవ్వరూ చింతించవద్దని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లా మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం కురిసిన అకాల వర్షం, గాలి బీభత్సనానికి పెద్దపల్లి జిల్లాలోని గ్రామాల్లో నెల రాలిన మామిడి పండ్ల తోటలను ఆదివారం ఆయన పరిశీలించారు. రైతులు దిగాలు చెందవద్దని, రైతులకు అండగా ముఖ్యమంత్రి కెసిఆర్ నిలుస్తారని అన్నారు. ఆయన వెంట అధికారులు, నాయకులున్నారు.

## అకాల వర్షం... అపార నష్టం

వీర్నపల్లి, ప్రభాతవార్త:



వీర్నపల్లి మండలంలో శనివారం కురిసిన వర్షానికి తీవ్ర నష్టం వాటిల్లింది. కంచర్లలోని వందల ఎకరాల్లో వరి గింజలు నేల రాలాయి. ఈదురు గాలుల ప్రభావంతో పైరు నేలకొరిగింది. వన్‌పల్లిలో కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసి ముద్దయ్యింది. గాలలుకు రోడ్లపైకి చెత్త చెదారం చేరి, కొమ్మలు విరిగిపడ్డాయి. కంచర్లలో రైతులు గింజలు రాలిన వరి పైరుతో ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా నష్టపోయిన తమను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచార్ల హరీష్, మద్దవేణి బాలయ్య, సత్తయ్య, బండి బాలయ్య, శెట్టి అనిల్, మల్లారెడినడ, అబ్బనవేణి నరేష్, పిట్టల లక్ష్మినారాయణ, కార్యం లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

వీర్నపల్లి, ప్రభాతవార్త:

అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని భాజపా సీనియర్ నాయకుడు బండారి మహేష్ డిమాండ్ చేశారు. మండలంలో 70 శాతం పొలాలు ధ్వంసమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంటలకు ఫసల్ బీమా చెల్లించి ఉంటే ఆర్థికంగా ఆసరా దక్కేదని చెప్పారు. పంట నష్టపోయిన రైతులకు రూ. 25 వేల పరిహారాన్ని అందజేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడగామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దిశ కమిటీ సభ్యుడు పీర్యా, నాయకులు రమేష్, గోవర్దన్, విజయ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.20 లక్షల చెక్కు అందజేత

### -తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రిజనల్ మేనేజర్ గంగాధర్

కోనరావుపేట,ప్రభాతవార్త



బ్యాంక్ సేవలు పూర్తి స్థాయిలో వినియోగదారులకు అందేలా కృషి చేస్తామని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రిజనల్ మేనేజర్ బి.గంగాధర్ అన్నారు. కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పూర్తి స్థాయిలో సేవలందించేందుకు తమ బ్యాంకు ఉద్యోగులు ముందు ఉంటారని అన్నారు. గ్రామానికి చెందిన నిషాని రాజు ప్రమాదంలో మృతి చెందగా, అతనికి ఎస్‌బీఐ జనరల్ ఇన్యూరెన్స్ ద్వారా రూ. 20 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. దీంతో మృతిని భార్యకు ఆ చెక్కును అందజేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం బ్యాంక్ లావాదేవిలపై వినియోగదారులకు అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతిరెడ్డి అరుణ, స్థానిక బ్యాంక్ మేనేజర్ ఉపేందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, నిమ్మపల్లి మేనేజర్ మీర్జ్, బ్యాంక్ అధికారులు రుపేందర్, రామకిషన్, వెంకటరమణ, మహేష్, వెంకట్, రియాజ్, సీఏ, సీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలి

ఇనుగుర్తి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త

ఆరుగాలం కష్టించి పత్తిని సాగుచేస్తే తీర పత్తిని విక్రయించడానికి వెళ్ళగా, సరైన గిట్టుబాటు ధరలేకపోవడంతో అప్పులపాలైవుతున్నామని మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన రైతులు భూక్య శ్రీను, జాఠోతు కిషన్, బైరు యాదగిరి, భూక్య రమేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ...పత్తికి ధర రూ.10వేల వరకు ఉంటుందని మండలంలోని పలుగ్రామాల రైతుల సాగుచేశారని, తీర ప్రస్తుతం పత్తికి ధర మార్కెట్‌లో కేవలం రూ.6వేలు మాత్రమే ఉందన్నారు. దీనితో రైతులుగా మేము పెట్టిన పెట్టుబడి రాక అప్పులపాలయ్యే ప్రమాధం ఉందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం రూ.10వేలు పత్తికి కింటాకు ధర చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# వేసవి దుక్కులతో ఎంతో మేలు

**... నేలల్లో పెరగనున్న భూసారం**
**... అధిక దిగుబడులు**
**... వ్యవసాయాధికారుల సూచనలు**

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :

పంటసాగు పూర్తయ్యాక వేసవిలో భూములు ఖాళీగా ఉంటాయి. ఈ సమయంలోనే భూసారం పెరిగేలా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని. సాధారంగా మార్చి, ఏప్రిల్,మే వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. నీటి వసతి ఉన్న భూములు తప్ప వర్షాధారంగా పండించే భూములన్నీ వేసవికాలంలో ఖాళీగా ఉంటాయి. తొలకరి వర్షాలు కురిసే నాటికి భూమిని లోతుగా దుక్కులు చేసుకోవడం వల్ల భూమిపై పొరలు లోపలికి, లోపలి పొరలు భూ ఉపరితలానికి చేరుతాయి. దేసవి దుక్కుల వల్ల పంట పంటకు ఎంతో ప్రయోజనంగా ఉంటుంది. ఈ విధంగా చేయడం వల్ల వానాకాలం పంటలో తెగుళ్లు, కలుపు మొక్కల నివారణకు ఉపయోగంగా ఉంటుంది. పత్తి ఏరిన తర్వాత రైతుల పత్తి కర్రలను కాలుస్తున్నారు. అంతే కాకుండా వేసవి దుక్కులు దున్నుతున్నారు. ఈ వేసవి దుక్కులతో కూడా మంచి లాభాలు ఉన్నాయని కాగజ్‌నగర్ మండల వ్యవసాయాధికారి రామకృష్ణ పేర్కొన్నారు. సరిపడా తేమ ఉన్న పొలాల్లో లోతుకు దుక్కులు చేసుకోవడంతో ప్రయోజనం ఉంటుందని క్షేత్రస్థాయిలో, గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.



**వేసవి దుక్కులతో లాభాలు..**

వేసవి ముందు భూముల్లో లోతు దుక్కులు దున్నించు కోవడం వలన అనేక లాభాలు ఉన్నాయని వ్యవసాయాధికారులు పేర్కొ ంటున్నారు. వచ్చే వానాకాలం(ఖరీఫ్)లో సాగుచేసే పంటలకు ఇప్పటి నుండే రైతులు భూములను సిద్ధం చేసుకుంటున్నారు. జొన్న సాగు చేసిన నేలల్లోనే జొన్న సొప్పును రొటవేటర్ వేసి దుక్కులను రైతులు ప్రారంభిస్తుంటారు. పంట వ్యర్థాలు భూమిలోపల కలిసిపోవడం వలన సేంద్రీయ ఎరువుగా మారి భూసారం పెరుగుతుంది. లోతు దుక్కిని నీరు పెట్టిన తర్వాత చేయించాలి. నీరు పెట్టడం వలన భూమిలో ఉన్న గడ్డి విత్తనాలు మొలకెత్తుతాయి. దీంతో సగం కలుపు నివారణ జరుగుతుంది. వేసవి ముందు లోతు దుక్కులతో పంటకు హాని కలిగించే నిద్రావస్థలో ఉన్న క్రిమి కీటకాలు బయటకు వచ్చి ఎండకు చనిపోతాయి. అంతేకాక పక్షులు ఆహారంగా తీసుకుని క్రిమి టీకాలను ఏరివేస్తాయి. లార్వా దశలోని పురుగులు చలిపోతాయి.

**దుక్కితో సారవంతమైన మట్టి పైకీ...**

లోతుగా దుక్కిదున్నడం వలన భూమి లోపల నుండి పోయిన సారవంతమైన మట్టి పైకి వచ్చి సమాంతరంగా మారుతుంది. దీంతో వర్షపు నీరు ఎక్కువగా నిలిచి భూమిలోని పోషకాలు కొట్టుకుపోకుండా ఉంటాయి. ప్రధానంగా దుంప



పంటలు సాగు చేసే భూమిలో లోతు దుక్కులతో నేల వదులుగా మారుతోంది. దీంతో దుంప పెరిగేందుకు అవకాశం ఉంటుంది. లోతు దుక్కితో భూమిలోపల ఉండే గడ్డి విత్తనాలు పైకి వచ్చి సూర్యరశ్మికి ఎండిపోతాయి. దీంతో కలుపు సమస్య లేకుండా పోతుంది. ఎరువులు సమ పాళ్లలో నేలకు అందుతాయి.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండలంలోని వడ్తాల్ గ్రామంలో పీఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి ఆదివారం ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొన్ని లక్షల ఎకరాల్లో వరిసాగు జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భైంసఆ మార్కెట్ కమిటి చైర్మెన్ రాజేష్‌బాబు, పీఏసిఎస్ చైర్మెన్ వెంకటేష్ గౌడ్, మాజీ పిఏసిఎస్ చైర్మెన్ సురేంధర్ రెడ్డి, వైస్ ఎంపిపి లావణ్య రవీంధర్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు రామ్‌రెడ్డి, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు యోగేష్ చారి, స్థానిక సర్పంచ్ విఠల్‌రెడ్డి, ఎంపిటిసి బాపురావు, ఉప సర్పంచ్ పోతన్న, బోరేగామ్ సర్పంచ్ అమృత మురళీ, పీఏసిఎస్ సీఈవో సాయరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లన్న యాదవ్, ప్యాక్స్ డైరెక్టర్లు, ఆత్మ డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



సమాజంలో ప్రతీ ఒక్కరూ కుల,మత,వర్ణ,లింగ బేదాలు లేకుండా అందరం సమానమేనని చాటిచెప్పిన మహనీయుడు మహాత్మా బసవేశ్వరుడని నిర్మల్ మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. ఆదివారం రోజు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన బసవేశ్వర జయంతి వేడుకలకు మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్, మాజీ డిసిసిబి చైర్మెన్ కొరిపెల్లి రాంకిషన్‌రెడ్డి, జడ్పి కోఆప్షన్ సభ్యులు డాక్టర్ సుభాష్‌రావు, వీరశైవ లింగాయత్ సంఘ సభ్యులు బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనగా నివాళులు అర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్ మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వర జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఎంతో సంతోషకరమని, సీఎం కేసీఆర్‌కు, రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘ కార్యదర్శి మనోజ్ యాదవ్, రైతు సమన్వయ వార్డు అధ్యక్షులు పిండి శ్రీనివాస్, వీరశైవ లింగాయత్ సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా టీజీసెట్ ప్రవేశపరీక్ష

ముధోల్, ప్రభాతవార్త :




సాంఘీక సంక్షేమ, గిరిజన, మహాత్మాజ్యోతిబాపూలే బీసీ సంక్షేమ, టీఎస్ గురుకులాల్లో ఐదో తరగతిలో ప్రవేశాల కోసం ఆదివారం నిర్వహించిన టీజీసెట్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ముధోల్‌లోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, మహాత్మాజ్యోతిబాపూలే, గిరిజన గురకుల పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను విద్యార్థుల కోసం ఏర్పాటు చేశారు. వివిధ మండలాలకు చెందిన విద్యార్థులు ఉదయం నుంచి పరీక్ష కేంద్రాలకు తమ పోషకులతో కలిసి తరలివచ్చారు. సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలల్లో 504 మందికి 482 మంది విద్యార్థులు హాజరు కాగా 22 మంది గైర్హాజరయ్యారు. అదేవిధంగా గిరిజన కళాశాలలో 504 మంది విద్యార్థులకు 483 మంది విద్యార్థులు హాజరు కాగా 21 మది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అదేవిధంగా జ్యోతిబాపూలే 240 మందికి 235 మంది విద్యార్థులు హజారు కాగా ఐదుగురు గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న మంత్రి అల్లోల దంపతులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



విశాఖ జిల్లా సింహాచల పుణ్యక్షేత్రంలో వరాహ నరసింహ స్వామి చందనోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర అటవీ, పర్యావరణ,న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ఆయన సతీమణి విజయలక్ష్మిలు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేదమంత్రాల ఆశీర్వాదంతో స్వామివారి ప్రసాదాన్ని ఆలయ అధికారులు మంత్రి దంపతులకు అందజేశారు. అంతకుముందు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దంపతులకు సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిటిడి చైర్మెన్ వైవీ సుబ్బారెడ్డి, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి స్వామివారి శేష వస్త్రాలు, ప్రసాదాన్ని అందజేశారు.

## గురుసహాయబ్ మందిర నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు

నేరడిగొండ, ప్రభాతవార్త :



నేరడిగొండ మండల కేంద్రం లోని కిష్టాపూర్ గ్రామంలో గురు సహాయబ్ మందిరం నిర్మించ డానికి తనవంతు సహాయంగా జడ్పీటీసీ అనీల్ జాదవ్ 5 లక్షల రూపాయలను గ్రామస్థులకు ఆదివారం రోజు అందజేశారు. ఈ సందర్భగా గ్రామస్థులు అనీల్ జాదవ్‌కు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మదన్‌సింగ్, ప్రతాప్ నాయక్, కారోబారి అదక్‌సింగ్, కైలాష్ సేట్, బిసన్‌సింగ్, మోహన్‌సింగ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# దోభీఘూట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**- రూ. 2 కోట్ల నిధులతో దోభీఘూట్ ఏర్పాటు**
**- నిర్మల్ మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలో రజకుల సంక్షేమానికి ధర్మసాగర్ చెరువు వద్ద నిర్మించనున్న దోభీఘూట్ నిర్మాణానికి ఆదివారం రోజు మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ ఇతర అధికారులు, నాయకులు, రజకులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. రజకుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, నిర్మల్ జిల్లా కేంద్రంలో అధునాతన దోభీఘూట్ ఏర్పాటుచేసేందుకు పట్టణ రజక సంఘం కమిటీతో కలిసి స్థలాన్ని పరిశీలించి చర్చించారు. రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సహాయ సహకారాలతో రూపాయలు 2 కోట్ల నిధులు మంజూరు కావడం జరిగిందని మున్సిపల్ చైర్మెన్ తెలిపారు. త్వరలోనే మంత్రి చేతుల మీదుగా ధర్మసాగర్ చెరువు వద్ద అధునాతన ధోబీ ఘూట్ నిర్మాణ పనులు ప్రారంభ కార్యక్రమం ఉంటు ందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రజక సోదరులకు ఉచిత విద్యుత్‌ను అంది స్తుందన్నారు. ఇందులో ఏఈ హరి భూషణ్, స్థానిక కౌన్సిలర్ ఖాజా మాజిదొద్దిన్, రజక సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు.